క్లుప్తంగా

నేటి నుంచి లోక్ అదాలత్

నడిగూడెం : సివిల్ కోర్టుల్లో బుధవారం నుంచి ఈ నెల 28 వరకు లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఎస్ఐ జి.అజయ్‌కుమార్ కోరారు. మంగళవారం నడిగూడెం పోలీసు స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 8712540846 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తాం



విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న కవిత

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని సర్వేజన ఫౌండేషన్ చైర్ పర్సన్ బండారు కవిత అమరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రత్నవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద, సీఆర్‌పీ నందిగామ రామారావు, బీజేపీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, శోభారాణి, మల్సూర్, నాగరాజు, అచ్యుత, తదితరులు పాల్గొన్నారు.

అనంత పద్మనాభస్వామికి ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం అనంత పద్మనాభ స్వామికి వ్రత పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, అనంత పద్మనాభస్వామి వ్రత పూజ, స్వామివార్లకు పంచా మృతాలతో అభిషేకం, శ్రీగోదాదేవికి ప్రత్యేక పూ జలు, అష్టోత్తర శతనామావళి, అలంకరణ, ఆరగింపు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్ చార్యులు, సిబ్బంది కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

ప్రజల సుభిక్షానికి మహా రుద్రాభిషేకం

హుజూర్‌నగర్ : ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. హుజూర్‌నగర్‌లోని ఎన్ఎస్‌పీ క్యాంపు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అక్టోబర్ 27న నిర్వహించబోయే మహా రుద్రాభిషేక స్థలాన్ని మంగళవారం బాబా శిష్యులు లక్ష్మీనారాయణ, రాజావర్మతో కలిసి వారు పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్, పోలిశెట్టి నరసింహారావు, యడ్ల విజయ్, కనెగుండ్ల అశోక్, గుండా శ్రీనివాస్, యరగానీ శ్రీనివాస్‌గౌడ్, అంజయ్య, సత్యం, నాగిరెడ్డి పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి



గ్యాస్ సబ్సిడీ ఉత్తర్వుల ప్రతులు అందజేస్తున్న చైర్‌పర్సన్, సభ్యులు

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యాస్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో రేషన్ షాపుల వారీగా గ్యాస్ సబ్సిడీ ఉత్తర్వుల ప్రతుల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ యాకుబ్ పాషా, కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆర్‌కే మేజర్ కాలువ గండి మరమ్మతుల పరిశీలన



ఆర్‌కే మేజర్ కాల్వ గండి మరమ్మతుల పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చిలుకూరు : మండలంలోని ఆర్‌కే మేజర్ కాలువ గండి మరమ్మతు పనులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. పనులను నాణ్యవంతంగా త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, హనుమంతరావు, నాయకులు వంగవీటి రామారావు, బొలిశెట్టి నాగేంద్రబాబు, బండ్ల కోటయ్య, ఎరవెల్లి పుల్లారావు, గన్నా అశోక్, అస్నా, వీరబాబు, కోటేశ్వరరావు, యాదగిరి, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షినెట్‌వర్క్



హుజూర్‌నగర్ : జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన, వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, కమిషనర్, తదితరులు



కోదాడ : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న చైర్ పర్సన్ ప్రమీల, పాల్గొన్న నాయకులు



హుజూర్‌నగర్ : త్రివర్ణ పతాకం ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, తదితరులు



మఠంపల్లి : మంచ్యాతండాలో జాతీయ జెండా ఎగురవేస్తున్న అధికారులు



కోదాడరూరల్ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ రాంచందర్‌రావు



మునగాల : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు



చిలుకూరు : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ధ్రువకుమార్



పాలకవీడు : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయగీతం ఆలపిస్తున్న ఎంపీడీఓ లక్ష్మి, సిబ్బంది



హుజూర్‌నగర్‌రూరల్ : జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ హెచ్ఎం వెంకటేశ్వర్లు



మోతె : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మండల ప్రత్యేక అధికారి సీతారాంనాయక్



గరిడేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న మండల ప్రత్యేక అధికారి శ్యామ్‌సుందర్ ప్రసాద్



నేరేడుచర్ల : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ గీతం ఆలపిస్తున్న తహసీల్దార్ సైదులు, సిబ్బంది



నడిగూడెంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సరిత



కోదాడరూరల్ : కాపుగల్లు పీఏసీఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న చైర్మన్ సూర్యం



మునగాల : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష

రెడ్డీ పరివార్ లడ్డూ రూ.75,555



మఠంపల్లిలో భారీ గణపతి శోభాయాత్ర

మఠంపల్లి : మండల కేంద్రంలో మంగళవారం గణేశ్ విగ్రహాల నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. అనంతరం మట్టపల్లి వద్ద కృష్ణానదికి తరలించారు. రెడ్డీ పరివార్ యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద గల 36 కేజీల లడ్డూను గాయం వెంకటరెడ్డి రూ.75వేల 555కు వేలం పాటలో దక్కించుకున్నారు. రెడ్డీ పరివార్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

మఠంపల్లి: మండలంలోని తుమ్మలతండాకు చెందిన సాదాసోత్ సామ్యానాయక్ తన సెల్‌ఫోన్ పోయిందని గతేడాది మఠంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ సెల్‌ఫోన్‌ను కనిపెట్టిన పోలీసులు మంగళవారం సామ్యానాయక్‌ను పోలీసు స్టేషన్‌కు పిలిపించి అతడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామాంజనేయులు మాట్లాడుతూ.. ఏడాది కాలంగా స్విచ్ఛాఫ్ చేసి ఉన్న సెల్‌ఫోన్‌ను ఇటీవల మండలంలోని రామచంద్రాపురంతండా ప్రాంతంలో ఆన్ చేయడంతో ట్రేస్ అవుట్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు.

19న అఖిల పక్ష సమావేశం

నేరేడుచర్ల : మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 19వ తేదీన ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీల ఓటరు జాబితాపై అఖిల పక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు హాజరై ఓటరు జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు.

చెట్లు పెంచితేనే మనుగడ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చెట్లు విరివిగా పెంచితేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఎంపీడీఓ భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం చింతలపాలెంలో మొక్కలు నాటి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి నాగుల్, సిబ్బంది పాల్గొన్నారు.

'నా బిడ్డ చావుకు డాక్టర్ నిర్లక్ష్యమే కారణం'

హుజూర్‌నగర్ : నా బిడ్డ చావుకు డాక్టర్, వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ ఓ వ్యక్తి డీఎంహెచ్‌ఓకు రాసిన లేఖ వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొడుతోంది. మఠంపల్లి మండలం గుర్రంబోడు తండాకు చెందిన జి.నాగరాజు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. తన భార్య బి.రేణుకను ఈనెల 15న హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కోసం చేర్పించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్య సిబ్బంది తమను అసభ్య పదజాలంతో దూషించారని తెలిపారు. విధుల్లో వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తన బిడ్డ మృతి చెందిందని ఆరోపించారు. తన బిడ్డ చావుకు కారణమైన డాక్టర్, సిబ్బందిని విధుల నుంచి తొలగించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

సూపరింటెండెంట్ వివరణ..

హుజూర్‌నగర్ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్‌ను వివరణ కోరగా ఆదివారం ఉదయం రేణుక అనే గర్భిణి డెలివరీ కోసం ఆస్పత్రిలో చేరినట్లు తెలిపారు. అర్ధరాత్రి దాటిన తర్వాత పుట్టిన బిడ్డ ఏడుపు లేకపోవడంతో ఇంక్యూబేట్ చేసి, ఆక్సిజన్ పెట్టి సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి పంపామని తెలిపారు. అయితే శిశువు మంగళవారం మరణించినట్లు తెలిసిందని చెప్పారు. శిశువు కుటుంబసభ్యులు చేస్తున్న ఆరోపణలో నిజం లేదని వివరించారు.

బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల నిరసన

కోదాడ : రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు కేటాయించిన స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం కోదాడలోని బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌కే నయీం, గట్ల కోటేశ్వరరావు, మేదర లలిత, పిట్టల భాగ్యమ్మ, మామిడి రామరావు, ఇమ్రాన్‌ఖాన్, కర్ల సుందర్‌రావు, చింతల నాగేశ్వరరావు, లక్ష్మణ్, కృష్ణ, ఉపేందర్, అబ్బు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

మునగాల : రాష్ట్ర సచివాలయం వద్ద ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంపై నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు.

విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం కార్పెంటర్, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల పెద్దలు చేపూరి నరసింహచారి, తాళ్లూరి హనుమచారి, గోధురి బ్రహ్మచారి, దేశోజు ఉపేంద్రచారి, పెద్దోజు సూర్యనారాయణ, బంగారు బ్రహ్మచారి, వీరాచారి, నెమ్మోజు నవీన్, శ్రీపాది రంగయ్య, చామర్తి నాగాచారి తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : పూజలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘం నాయకులు

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో..

చిలుకూరు : మండల కేంద్రం సమీపంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మంగళవారం శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ మఠాధిపతులు పమ్మి బ్రహ్మయ్యచారి, కల్లూరి పరిపూర్ణచారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగేంద్రచారి, సాయి, రామాచారి, ఉపేంద్రచారి, పోతులురాచారి, నాగబ్రహ్మచారి, వేణుమాధవ్, భక్తులు పాల్గొన్నారు.

బీసీ కులగణన న్యాయబద్ధంగా చేపట్టాలి

కోదాడరూరల్ : రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనను న్యాయబద్ధంగా చేపట్టాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కోదాడలో నిర్వహించిన మున్నూరు కాపు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మున్నూరు కాపులు సుమారు 60 లక్షల మంది ఉన్నారని, కావున కాపు కార్పొరేషన్‌కు రూ.3వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లా కేంద్రాల్లో కాపులకు భవనాలు నిర్మించాలని, జనాభా దామాషా ప్రకారం మంత్రి వర్గంలో స్థానం కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడు సన్నీరు మురళి, బండ్ల కోటయ్య, కోల నాగేశ్వరరావు, నూనె సులోచన, కంబాల ప్రసాద్, సైదులు, గుర్వారావు ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లేపల్లి వెంకటేశ్వర్లు

విలీనం కాదు.. ముమ్మాటికీ విద్రోహ దినమే

కోదాడరూరల్ : సెప్టెంబర్ 17 తెలంగాణకు విలీనమో, విమోచనమో కాదని.. ముమ్మాటికీ విద్రోహ దినమేనని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటిస్తూ మంగళవారం స్థానిక లాల్ బంగ్లా వద్ద సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ, నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహారావు, సత్యనారాయణరెడ్డి, వీరబాబు, మైసయ్య, సలీం, ఖాసీం, నగేష్, నరసింహారావు, విజయ్ ఉన్నారు.



కోదాడరూరల్ : లాల్‌బంగ్లా వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అమరవీరుల త్యాగాలు వృథా కానీయొద్దు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : అమరవీరుల త్యాగాలను వృథా కానీయొద్దని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా మంగళవారం చింతలపాలెంలో అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నాయకులు వట్టెపు సైదులు, సుందరమల్లేశ్వరరెడ్డి, శీలం శ్రీను, పుల్లయ్య, వీరబాబు, వెంకన్న, జానిమియా, మస్తాన్, భూలక్ష్మి, మోహన్‌రెడ్డి, గోవిందరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలోని కరివిరాలలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సాయుధ పోరాట యోధుడు గట్టు గోపాలకృష్ణయ్య స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, నాయకులు ఎస్‌కే.మస్తాన్, భద్రయ్య, వెంకటరెడ్డి, సర్దార్, సతీష్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

మోతె : తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు అన్నారు. మంగళవారం మోతె మండల కేంద్రంలో ఇండ్ల మల్సూర్ స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పార్టీ జెండాను మండల కార్యదర్శి ముల్కూర్ గోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. నాయకులు గుంటగాని ఏసు, కిన్నెర పోతయ్య, మల్లయ్య, లచ్చిరాం, శ్రీను, మల్లయ్య, మల్సూర్ ఉన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడులో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్, సైదులు, మట్టయ్య, సుధాకర్, మైబెల్లి, సోమయ్య, శ్రీనివాస్, వెంకటాచారి, రాంబాబు, రాములు, మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌దిన్నది కీలక పాత్ర

నేరేడుచర్ల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పెంచికల్‌దిన్న గ్రామస్తులు కీలక పాత్ర పోషించారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోదమగుండ్ల నగేష్ అన్నారు. పెంచికల్‌దిన్నలో రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన బత్తినేని వెంకటేశ్వర్‌రావు, వాసిరెడ్డి పరసయ్య, వల్లభనేని సీతారామయ్య, నందమూరి నారాయణ, పెండెం రాములు స్మారక స్థూపాల వద్ద మంగళవారం నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, నాయకులు మర్రి నాగేశ్వర్‌రావు, అల్వాల శ్రీధర్, బొప్పని రాణమ్మ, పాలకూరి రాములమ్మ, నందమూరి బాబురావు, సుంకరి వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

మోతె : సెపెంబర్ 17.. తెలంగాణకు ముమ్మాటికీ విద్రోహ దినమే అని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. మంగళవారం రావిపహాడ్‌లో గల ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల సైదులు, పార్టీ డివిజన్ కార్యదర్శి కోట మధుసూదన్‌రెడ్డి, ఎర్రబోయిన రమేష్, పాడపంగి ముత్తయ్య, లింగయ్య, యల్లయ్య, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మునగాల : అమరవీరుల ఆశయ సాధకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య, ఉప్పుల రామయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎండిపోయిన వరి పంట పరిశీలన



మునగాలలో ఎండిన వరిపొలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునగాల : సాగర్ ఎడమకాలువకు గండి పడి గత పదిరోజులుగా సాగునీరు విడుదల చేయకపోవడంతో ఆయకట్టు పరిధిలో సాగు చేసిన వరిపైర్లు ఎండిపోతున్నాయని బీఆర్ఎస్ మండల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మునగాల శివారులోని ఎండిన వరిపైర్లను మంగళవారం పరిశీలించి మాట్లాడారు.

మోతె : మండలంలోని నర్సింహపురం, తుమ్మగూడెం, ఉర్లుగొండ, నేరడవాయి, గొల్లగూడెం గ్రామాల్లో ఇటీవల వచ్చిన వరద ఉధృతికి కొట్టుకుపోయిన పొలాలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు పరిశీలించి మాట్లాడారు. మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, కుక్కడపు భిక్షం, మల్సూర్, మహేష్, మల్లయ్య, నరేష్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా సైదయ్య గౌడ్

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా మంగళవారం బూర సైదయ్య గౌడ్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మఠంపల్లి మోడల్ స్కూల్ నుంచి ఈయన బదిలీపై ఈ పాఠశాలకు వచ్చారు. ఇక్కడ 11 ఏళ్ల పాటు ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించిన మద్దూరి సాయి ఈశ్వరి నడిగూడెం మండలం కరివిరాల మోడల్ స్కూల్‌కు బదిలీపై వెళ్లారు.

కల్లుగీత కార్మికులకు అండగా ప్రభుత్వం

హుజూర్‌నగర్ : కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ గౌడ కల్లుగీత కార్మికులకు స్థానిక కాటమయ్య గుడి సమీపంలో సేఫ్టీ మోకుతో తాటి చెట్లు ఎక్కే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు దివ్య, జగన్‌మోహన్ రెడ్డి, ట్రైనర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆయా సంఘాల నాయకులు వల్లపుదాసు కృష్ణ, బెల్లంకొండ చిరంజీవి, పాలకూరి బాబు, వల్లభదాసు దుర్గయ్య, ఐల వెంకన్న, సాయిరాం, భిక్షం, సతీష్, శ్రీనివాస్, లాలు, సైదులు, గీత కార్మికులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : సేఫ్టీ మోకు సహాయంతో తాటిచెట్టు ఎక్కడంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : కాటమయ్య రక్షణ కవచం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల గౌడ సంఘం సభ్యులకు మంగళవారం మండల కేంద్రంలో తాటిచెట్టు ఎక్కడంపై మెళకువలు, మోకు, ముస్తాదుపై ఎక్సైజ్ శాఖ ఎస్ఐ గంధమల్ల వెన్నెల ఆధ్వర్యంలో అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గుండు రామాంజిగౌడ్, రాతికింది అంజయ్య, కొప్పు లక్ష్మీనారాయణగౌడ్, హుస్సేన్, కోటయ్య, సైదులు, రావులయ్య పాల్గొన్నారు.